రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 73. ఇది హైదరాబాదు

ప॥ ఇది హైదరాబాదు

సకల జన సమైక్యతాబాదు

ఆంధ్రప్రదేశ్ హృదయస్థానమిది

అణువణువు సందేశభూమి ఇది ॥ఇది॥

చ॥1 ప్రేమమూర్తి భాగమతి పేరుమీద వెలిసింది

కుతుబ్‌షాహి కళాకాంక్ష - కూరిమితో నిలిపింది

సర్వమత సమైక్యతకు ఆలవాలము

నవ్యసుధలు పొంగించే నందనవనము ॥ఇది॥

చ॥2 పారిజాత పరిమళాలు ప్రసరించే వనాలు

లలిత కవిత హృదయాల వినిపించును కవనాలు

సకల ప్రాణి సమూహాల ఒడిచేర్చే వనస్థలులు

చీకట్లను వేటాడే త్యాగ హృదయ దీపాలు ॥ఇది॥

చ॥3 చార్మినారు చుట్టు తిరిగి గోల్కొండ మెట్లెక్కి

రవీంద్రభారతిలో రాగాలను చవిచూసి

ట్యాంక్ బండ్ నీళ్లల్లో - తళతళలకు పొంగిపోయి

చల్లని ఈ నీడలో నిలిచాము - పల్లెకింక పోలేము ॥ఇది॥